



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 4 ఆగష్టు 2025

పేజీలు 8


# ఏ ఒక్కటీ ఉండదు



**- భూమి రిజిస్ట్రేషన్లు ఉండవ్!**

**- బిల్డింగులకు అనుమతులుండవ్!**

**- ఐనా.. ఐదంతస్తుల భవనాలు లేస్తున్నాయ్!**

**- అధికారులకు జీతం కన్నా గీతమే మిన్న**

**- ఆంబోతుల్లా తయారైన అక్రమార్కులు**

**- బంట్రోతుల్లా బతుకుతున్న బాధ్యులు**

**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం బోయినపల్లి వద్ద హైవే పక్కనున్న తాళ్లపాక చెరువు వైపు ఈ మధ్యకాలంలో నాలుగైదు అంతస్తుల భవనాలు లేస్తున్నాయి. కానీ ఒక్క బిల్డింగుకు కూడా కనీసం సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేవు. ఏ ఒక్క పత్రం లేకపోయినా కరెంటోళ్లు మాత్రం మీటర్ బిగించేస్తారు. దీంతో ఆ బిల్డింగ్ ఓ అందమైన నివాసంగానో, వ్యాపార కేంద్రమో, హాస్టల్ గానో రూపుదిద్దుకుంటుంది. నిబంధనలను ఏమాత్రం పాటించకపోయినా అన్ని విభాగాల అధికారులూ చూస్తూ ఉండిపోతారు. ఎందుకంటే వాళ్లకు జీతంకన్నా గీతంపైనే ఎక్కువ ధ్యాస. రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా లేకుండా బహుళ అంతస్తుల భవనాలు కట్టడం, వాటిని ఉపయోగించుకోవడం, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం అసలు అవినీతి అక్రమాలు ఈ స్థాయిలో ఉంటాయా అనే రీతిలో సాగిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో భవనం కట్టాలంటే ఏ నిబంధనలు పాటించాలి, పాటించకపోతే ఎలాంటి శిక్షలకు గురవ్వాల్సి ఉంటుంది, అలాంటి శిక్షలు విధించకపోతే సంబంధిత అధికారులు ఎలాంటి శిక్షలకు పాత్రులవుతారు అనే విషయాలను చూద్దాం.

**నిర్మాణాలకు నిబంధనలు**

ఏదైనా భవనం కట్టాలంటే, అది కూడా బహుళ అంతస్తుల భవనం అయితే, అనేక ప్రభుత్వ విభాగాల నుంచి అనుమతులు తీసుకోవాలి. ఈ అనుమతులు లేకుండా ఏ పనీ మొదలుపెట్టడానికి మిగతా 2లో

## అట్టహాసంగా ప్రారంభమైన జీకే నేచర్ వ్యాలీ

**- తరలివచ్చిన రాజకీయ,వ్యాపార ప్రముఖులు,ఉద్యోగులు**

**- అతిథులను సన్మానించిన వెంచర్ యజమానులు గోపాల్ రెడ్డి,టీకేఎన్**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణ శివార్లలో పుంగనూరు జాతీయ రహదారిలోని జీకే నేచర్ వ్యాలీని ఆదివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ఈనేచర్ వ్యాలీ ప్రారంభ కార్యక్రమానికి వేలాదిమంది రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు,ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, రైతులు,ఇంకా అనేక వర్గాలకు చెందినవారు హాజరయ్యారు. 42 ఎకరాల విస్తీర్ణంలో యజమానులు గోపాల్ రెడ్డి,టి.కృష్ణప్ప నాయుడు (టికేఎన్) ఎంతో అద్భుతంగా,సువిశాలమైన ప్రదేశంలో వెంచర్ ఏర్పాటు చేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చని చెట్ల మధ్యన రెండు వైపులా వెడల్పు సీసీ రోడ్లతో ఐదు కుంటల స్థలంతో వెంచర్ వేశారు. పుంగనూరు రోడ్డు నుండి 50 అడుగుల వెడల్పుతో తారురోడ్లు వేసి, వెంచర్ చుట్టూ ఎత్తైన ప్రహరీ గోడను నిర్మించారు. వెంచరులోకి అడుగు పెట్టగానే ఎంతో ఆకట్టుకునేలా మామిడి చెట్ల మధ్యలోనే ప్లాట్లు వేసి కొనుగోలుదారులకు స్థలాలు అమ్మకానికి ఉంచారు. అమెరికా,రష్యా,బ్రిటన్, జర్మనీ, చైనా,జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఏవిధంగా అయితే పచ్చని చెట్ల మధ్యన నివాస గృహాలు ఉంటాయో ఆ విధంగా నేచర్ వ్యాలీని అభివృద్ధి చేశారు. వెంచరులోని సౌకర్యాలను క్లుప్తంగా వివరించారు. ఇలా ఎన్నో హంగులతో ఉన్న నేచర్ వ్యాలీని మిగతా 2లో






## ఫుల్లు.. ట్రాఫ్ 'ఇరుక్కు'

**-మహానగరాల ట్రాఫిక్‌ను తలపిస్తున్న రాజంపేట పురపాలక నగరం**

**-విచ్చలవిడిగా వాహనాలు**

**-పట్టించుకోని వినియోగంలో లేని ట్రాఫిక్ సిగ్నల్**

**- రూల్స్ పాటించని వెహికల్స్**



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలో రోజురోజుకు ఎక్కడ అభివృద్ధి జరుగుతుందో తెలియడం లేదు కానీ కళ్ళకు కట్టినట్లు కనపడుతున్న అభివృద్ధి ఏముందంటే ఒక్క ట్రాఫిక్ అనే చెప్పుకోవాలి. ఈ ట్రాఫిక్ ఎంతలా పెరిగిపోయింది అంటే మహా మహా నగరాలైన బెంగళూరు, హైదరాబాదు లాంటి సిటీల్లో ఉండే అంత ట్రాఫిక్ మన రాజంపేటలో కనిపిస్తోంది. ఉదయం పూట, సాయంత్రం పూట అయితే మాత్రం విపరీతంగా ట్రాఫిక్ జామ్ అవుతున్నాయి. బయట నుండి ఇంటికి వచ్చిన వ్యక్తిని ఒక వస్తువు మర్చిపోయి తిరిగి మిగతా 2లో





# అట్టహాసంగా ప్రారంభమైన జీకే నేచర్ వ్యాలీ

**(మొదటి పేజీ తరువాయి)**కనుల పండగగా ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, దొమ్మలపాటి రమేష్,మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి,జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,మదనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అమరనాథ్ రెడ్డి,రిటైర్డ్ డిఎస్పి నారాయణస్వామి రెడ్డి,ఎమ్మెల్యే సోదరుడు జంషీర్,మున్సిపల్ చైర్ పర్సన్ భర్త కిరణ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి,ఎన్నారై మాధవరెడ్డి,కనుగొండ,రాజేష్,హరి తదితరులు పాల్గొన్నారు.హాజరైన అతిథులకు వెంచర్ యజమానులు గోపాల్ రెడ్డి,టి.కృష్ణప్ప నాయుడు (టీకేఎన్)లు పూల బొకేలు అందజేసి, శాలవులతో ఘనంగా సన్మానించారు.

# ఫుల్లు.. ట్రాఫ్ 'ఇరుక్కు'



**(మొదటి పేజీ తరువాయి)**మరల బయటకు వెళ్ళమంటే ఇప్పుడే ఆ నరకంలో నుంచి బయటపడి ఇంటికి వచ్చాను మరల వెళ్లాలా... నేను వెళ్లలేను అనే అంతగా ఈ ట్రాఫిక్ మారిపోయింది. ఎక్కడో బైపాస్ లో వెళ్లవలసిన పెద్ద పెద్ద లారీలు, పెద్ద వాహనాలు పట్టణం లోకి వచ్చి ఇష్ట సారంగా ఎక్కడపడితే అక్కడ లోడింగ్ అన్లోడింగ్ చేసుకుంటూ ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడేలా మారుతున్నాయి. పేరుకు పట్టణ మే కానీ ప్రధాన రహదారులు కూడా చిన్నచిన్న సందుల్లా ఉంటాయి. మన రాజంపేటలో.. అలాంటి రోడ్లలో సగం రోడ్డుకు పెద్ద వాహనాలు నిలుపుకుంటే మిగిలిన సగం రోడ్డులో అటు వచ్చేవి ఇటు వెళ్లేవి ఎలా వెళ్తాయి. దానికి తోడు విపరీతంగా పెరిగిపోయిన ఆటోలు ద్విచక్ర వాహనాలు చిన్నచిన్న సందు దొరికిన అడ్డంగా దూర్చేసి ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుపోతున్నారు. కొద్దిగా కూడా ఓపిక లేకుండా అందరికీ టైం అవుతుంది .. త్వరగా వెళ్లాలి.... ఇదే ఆలోచన తప్ప ఒక్క రెండు సెకండ్లు ఆగితే ఎదురుగా ఉన్న వాహనం వెళ్ళిపోతుంది తర్వాత మనం వెళ్దాం అని ఆలోచన ఉండదు. ఇలా జరగడానికి కొంత కారణం వాహనాదారులైన మరో కొంత కారణం పోలీసులది కూడా.. విపరీతంగా ట్రాఫిక్ జాములు అవుతుంటే వీటికి శాశ్వత



పరిష్కారాలు పోలీసులు చూపలేకపోతున్నారు. ఎన్నో సమస్యల నుంచి పట్టణానికి కొత్త సి ఐ , కొత్త ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన రోజు రాజంపేట ట్రాఫిక్ ను నియంత్రిస్తాం.. ట్రాఫిక్ నియంత్రణకు అన్ని రకాల చర్యలు చేపడతామని పత్రిక ప్రకటనలు ఇవ్వడం తప్ప అవి ఆచరణలో ఏమాత్రం లేవు. కొన్ని ఏరియాల్లో వన్వే లు పెట్టిన వాటిని వాహనాదారులు ఆటోవాలాలో ఏ మాత్రం పాటించడం లేదు. వారు పాటించకునా అక్కడ ఉండి పర్యవేక్షించడానికి ఒక పోలీసు అధికారి కూడా ఉండదు. ఇక పోతే ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రాజంపేట పాత బస్టాండ్ సర్కిల్లో ఓ ట్రాఫిక్ సిగ్నల్ ను ఏర్పాటు చేశారు. అది ఏ సమయంలో ఆన్ లో ఉంటుందో.. ఏ సమయంలో ఆఫ్ లో ఉంటుందో ఎవరికీ తెలియదు. ఎక్కువ శాతం ఆఫ్ లోనే ఉంటుంది అది మాత్రం వాస్తవం. ఆ సిగ్నల్స్ పని చేస్తున్నప్పుడు ఏదో వందలో ఒక పది శాతం ట్రాఫిక్ కొంతమేర తగ్గుతుంది. ఆఫ్ లో ఉన్నప్పుడు వందకు వంద శాతం పూర్తి ట్రాఫిక్ జామ్. పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు.. సాయంత్రం అయితే వాహనాలు తనిఖీలు చేపడుతున్నారు.. సర్కిల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తున్నారు. కానీ.. సర్కిల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తే సరిపోతుందా మార్కెట్ వద్ద , ఆర్ఎస్ రోడ్డు, బంగ్రాలు వీధి, కొలిమి స్ట్రీట్ ఇలాంటి చిన్న సందుల్లో



ప్రధాన స్కూల్స్ ఉన్నాయి ఆ స్కూళ్లకు పెద్దపెద్ద స్కూల్ వ్యాన్ లు కూడా స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసుకుని ఉన్నారు ఆ స్కూల్ టైం లో ఎక్కడ లేని ట్రాఫిక్ జాం ఉంటుంది. అందులో ఇరుక్కుంటే గంటలు తరబడి వెయిట్ చేయాల్సిందే... ఏదో అలా సందులోంచి బయటపడి మెయిన్ రోడ్ లోకి వస్తే మెయిన్ రోడ్ లో కూడా అదే పరిస్థితి నెలకొంటుంది. పోలీసులు ఇప్పటికైనా చూపి ఈ ట్రాఫిక్ కు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఏ ఒక్కటీ ఉండదు

**(మొదటి పేజీ తరువాయి)** వీలు లేదు. నిర్మాణ ప్రక్రియలో ముఖ్యంగా రెండు రకాల అనుమతులు అవసరం. ఒకటి భూమిని కొనుగోలు చేసిన తర్వాత, ఆ భూమిపై మీకు చట్టబద్ధమైన హక్కు ఉందని నిరూపించుకోవాలి. రెండు భవనం యొక్క నమూనా, భద్రత, మరియు స్థానిక చట్టాలకు అనుగుణంగా ఉందో లేదో నిర్ధారించుకోవాలి.

- భూమిని కొనుగోలు చేసిన తర్వాత, దానిని చట్టబద్ధంగా రిజిస్టర్ చేసుకోవాలి. దీని కోసం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. భూమి యొక్క టైటిల్ క్లియరెన్స్ (అంటే ఆ భూమిపై ఎటువంటి వివాదాలు లేవని రుజువు), అమ్మకపు పత్రాలు, మరియు ఇతర అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాలి. మీ భూమి ఉన్న ప్రాంతం ఆధారంగా గ్రామ పంచాయతీ / మున్సిపల్ కార్యాలయం / మున్సిపల్ కార్పొరేషన్ లాంటి సంస్థల నుంచి భవన నిర్మాణానికి అనుమతి తీసుకోవాలి. వారు భవన ప్లాన్, నమూనా, మరియు నిర్మాణ నియమాలను సమీక్షించి, అనుమతి ఇస్తారు. బహుళ అంతస్తుల భవనాల విషయంలో నేల విస్తీర్ణం, బఫర్ జోన్ నిబంధనలు (చెరువులు, నదుల పక్కన ఉంటే), అగ్నిమాపక భద్రతా నిబంధనలు వంటి వాటిని తప్పనిసరిగా పాటించాలి.
- ఆరు మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలకు అగ్నిమాపక శాఖ నుంచి నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ) తప్పనిసరిథా తీసుకోవాలి. ఇది భవనంలో అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన ఏర్పాట్లు సరిగా ఉన్నాయో లేదో నిర్ధారిస్తుంది. కొన్ని పెద్ద ప్రాజెక్టులకు టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగం నుంచి కూడా అనుమతులు తీసుకోవాల్సి వస్తుంది. ఇది మాస్టర్ ప్లాన్, జోనింగ్ నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో తనిఖీ చేస్తుంది. పర్యావరణపరం (అడవులు, చెరువులు లాంటివి)గా సున్నితమైన ప్రాంతాల్లో అయితే పర్యావరణ అనుమతులు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ఈ అనుమతులు అన్నీ చట్టబద్ధంగా పొందడం ద్వారా మాత్రమే భవనం యొక్క భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది. లేకపోతే, అక్రమ నిర్మాణంగా పరిగణించి చట్ట ప్రకారం కూల్చివేయవచ్చు. ఇతర చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉంటుంది.

**నిబంధనలు పాటించకపోతే శిక్షలు**

నిర్మాణ అనుమతులు లేకపోయినా బహుళ అంతస్తుల భవనాలు కట్టడం, వాటికి విద్యుత్ సౌకర్యాలు కల్పించడం, రిజిస్ట్రేషన్లు జరగడం వంటివి చట్టవిరుద్ధం. ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపైన, వాటికి సహకరించిన అధికారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, వాటికి మద్దతు ఇవ్వడం అనే వాటికి సంబంధించి భారతదేశంలో అనేక చట్టాలున్నాయి. మున్సిపల్ చట్టాలు, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ చట్టాలతో పాటు, ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) కింద కూడా కేసులు నమోదు చేయవచ్చు.

**నిర్మాణాలను కూల్చివేయడం**

అక్రమంగా నిర్మించిన భవనాలను కూల్చివేయడానికి స్థానిక సంస్థలకు పూర్తి అధికారం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం, 1955 సెక్షన్ 452 మరియు ఆంధ్రప్రదేశ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ చట్టం, 1920 సెక్షన్ 33 ప్రకారం అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను కూల్చివేయడానికి నోటీసులు జారీ చేయవచ్చు. నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా యజమానులు స్పందించకపోతే కూల్చివేత ప్రక్రియను ప్రారంభిస్తారు. కూల్చివేతకు అయిన ఖర్చును కూడా యజమాని నుంచే వసూలు చేస్తారు.

**క్రిమినల్ కేసులు**

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేసిన యజమానులపై, వాటికి సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టవచ్చు. ఇందులో ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) సెక్షన్లైన సెక్షన్ 420 (మోసం), సెక్షన్ 120-బి (క్రిమినల్ కుట్ర), సెక్షన్ 166 (ప్రభుత్వ ఉద్యోగి చట్టవిరుద్ధంగా పని చేయడం) కింద కేసులు నమోదు చేయవచ్చు. దీని వల్ల జైలు శిక్ష లేదా భారీ జరిమానాలు విధించే అవకాశం ఉంది. అక్రమాలకు సహకరించిన అధికారులు, ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవచ్చు. వారిని సస్పెండ్ చేయడం, డిస్మిస్ చేయడం, జీతభత్యాలు నిలిపివేయడం వంటివి చేయవచ్చు. ఒకవేళ అవినీతి నిరోధక చట్టం - 1988 కింద కేసు నమోదు చేస్తే, వారికి సెక్షన్ 13 (అక్రమ ఆస్తులు సంపాదించడం) కింద జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అక్రమాలకు సంబంధించి సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం జప్తు చేయవచ్చు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వం కోల్పోయిన ఆదాయాన్ని, ఇతర నష్టాలను కూడా యజమాని నుంచి వసూలు చేయవచ్చు.

**ప్రజలు ఏం చేయవచ్చు?**

అక్రమ నిర్మాణాలను చూసిన ప్రజలు వాటిపై ఫిర్యాదు చేయవచ్చు. స్థానిక మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం, పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. అవసరమైతే, కోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పిల్) దాఖలు చేయవచ్చు. ఒకవేళ అధికారులు స్పందించకపోతే, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లవచ్చు. ఈ అక్రమాలను అరికట్టడంలో ప్రజల పాత్ర చాలా కీలకం.

ఇలాంటి అక్రమాలు సమాజంలో పెరిగిపోతే, భవిష్యత్తులో చాలా సమస్యలు వస్తాయి. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఈ అక్రమ నిర్మాణాలు ప్రమాదకరంగా మారవచ్చు. అంతేకాకుండా సరైన ప్లానింగ్ లేకుండా భవనాలు నిర్మిస్తే నగరాలు, పట్టణాలు అస్తవ్యస్తంగా మారే ప్రమాదం ఉంది.

# మత్తులో తూలుతున్న అనాధ పిల్లలు

**రేపటి తరానికి బావి పౌరులు మత్తుకు బానిస – అనాధ పిల్లల పరిరక్షణ అధికారులు ఎక్కడ?**

**ఆవేదన వ్యక్తం చేసిన అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ సయ్యద్ అహ్మద్**



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలో పలుచోట్ల అనాధ పిల్లలు, వీధి పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలు అతి చౌకగా దొరికే సొల్యూషన్ ను పీల్చి మత్తుకు బానిస అవుతున్నారని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ సయ్యద్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం అనాధ పిల్లలు రోడ్డుపై సొల్యూషన్ పిలుస్తూ కనిపించేసరికి ఒక్కసారిగా అసహనానికి గురవడం జరిగిందని తెలియజేస్తూ ఆ పిల్లల దగ్గరికి వెళ్లి ఏం చేస్తున్నారు మీరు అడగంగా అన్న అంటూ పారిపోవడానికి ప్రయత్నించడంతో నేను వాళ్లకి కౌన్సిలింగ్ ఇస్తూ ఇలా చేయడం తప్పు అని మీ వయసు 10 12 సంవత్సరాల వయసు మాత్రమే అని ఈ వయసులో ఇటువంటి పనులు చేసి మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆ పిల్లలకి చెప్పడం జరిగింది. అయితే మన భారత దేశంలో నేటి బాలలే రేపటి పౌరులు అంటూ ఎన్నో ఉపన్యాసాలు ఇస్తున్న రాజకీయ నాయకులు ఇటువంటి సంఘటనలు మీ దృష్టికి రావా అంటూ ప్రశ్నిస్తున్నానని అన్నారు. అంతేకాకుండా మత్తుకు బానిసై ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఈ చిన్నారి పౌరుల భవిష్యత్తు ఎటు వెళ్తుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నానన్నారు. ఈ రకంగా ఉన్న పిల్లలు రేపు భవిష్యత్తులో స్మగ్లర్లుగా దొంగలుగా ఇతర అసంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులుగా మారినా కూడా ఆశ్చర్యపోనవసరం లేదు. వీటన్నిటికీ కారణం మన వ్యవస్థ మనం మన అధికారులు మన రాజకీయ నాయకులు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు నిత్యం మన చుట్టూ అల్లుకున్న నేపథ్యం ఈ నేపథ్యంలో ఇటువంటి వీధి పిల్లలకు అనాధ పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చి అనాధ శరణాలయాల్లో కానీ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారుల సంరక్షణలో వీరిని సంరక్షించి మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తే రేపటి తరానికి వీరే ఇతరులకు దిశా నిర్దేశం చేసే అధికారులు కావచ్చు రాజకీయనాయకులు కావచ్చు శాస్త్రవేత్తలు కావచ్చు అనిఅభిప్రాయపడుతున్నకావునరాజకీయ నాయకుల్లారా అధికారులు లారా ఇప్పటికైనా మీ యొక్క స్వలాభం పక్కనపెట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీధి బాలులపై అనాధ బాలలపై ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను అవలంబింపజేసి వారికి బాసటగా నిలవాలని ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరుతున్నానని ఆయన తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ నారమాను గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**– పనసమాకులపల్లిలో ఆధ్యాత్మిక వాతావరణం**





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : మదనపల్లి రూరల్ మండలం, పొన్నీటిపాళ్యం పంచాయతీ, వనసమాకులపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ నారవమాను గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆదివారం,సోమవారం రెండు రోజులపాటు శ్రీ నారవమాను గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు కనుల పండుగగా జరుగనున్నాయి. వనసమాకులపల్లి గ్రామస్తులు ఎంతో ఐక్యమత్యం,భక్తిశ్రద్ధలతో సుమారు రెండేళ్లపాటు శ్రీ నారవమాను గంగమ్మ ఆలయాన్ని ఎంతో సుందరీకరణంగా నిర్మించారు.గ్రామస్తులు ఇచ్చిన విరాళాలతోపాటు,పలువురు దాతలు ఈ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసి అందించారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.రెండు రోజులపాటు పనసమాకులపల్లి గ్రామంలో ఉత్సవ జాతర నెలకొంది.ప్రతి ఇంటిని పచ్చని తోరణాలు,పసుపు, కుంకుమలతో అలంకరించారు.ఎంతో భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు.ఆదివారం జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గంతో పాటు,సుదూర ప్రాంతాల నుండి భారీస్థాయిలో భక్తులు,దాతలు,రాజకీయ నాయకులు,బంధు మిత్రులు, స్నేహితులు హాజరవుతున్నారు.భక్తులకు ఆలయ నిర్వాహకులు భారీస్థాయిలో అన్నదానం నిర్వహించి,తీర్థ ప్రసాదాలు అందించనున్నారు.ఆదివారం ఉదయం విగ్రహ ప్రాణ ప్రతిష్ట,మహా పూర్ణహుతి,కుంబాభిషేకం,అమ్మవారికి పంచామృత అభిషేకం, మహా మంగళహారతి,తీర్థప్రసాద వినియోగం నిర్వహించనున్నారు.విగ్రహ ప్రతిష్టకు హాజరయ్యే భక్తాదులకు ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు.దీంతో పనసమాకులపల్లిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# పాఠశాలల్లోనే భవిష్యత్తు

▪ చిన్నతనంలోనే మారాలి బోధన దిశ ▪ ప్రభుత్వ పాఠశాలలోనే కావాలి ▪మాధ్యమ మార్పు ▪ పల్లె పిల్లలకూ ▪ కావాలి అభివృద్ధికి తలుపు



**వీరబల్లి మేజన్‌న్యూస్:** ఆంధ్ర పల్లెల్లోని తల్లి దండ్రుల ఆశలు ఒక్కటే వారి బిడ్డలు చదువులో ఎదగాలి, తలెత్తి జీవించాలి. కానీ వారిని ఆ దిశగా నడిపించేది ఏ పాఠశాలలు? ఏ విధానాలు? అందుకు బలమైన సమాధానంగా తల్లి దండ్రులు ఇప్పుడొక మాట స్పష్టంగా చెబుతున్నారు. “ప్రభుత్వ పాఠశాలలోనే మొదటి తరగతి నుంచే ఇంగ్లీషు మాధ్యమ విద్య ప్రవేశపెట్టాలి. “ఈ సమా జంలో అధిక వర్గాలవారు ఇప్పటికే కార్పొరేట్ పాఠశాలలలో ఇంగ్లీషు మాధ్యమంలో చదివిస్తూ తమ బిడ్డల భవిష్యత్తును నిర్మిస్తున్నారు. కానీ పేదలకు ఆ అవకాశమే లేదు. లక్షల్లో ఫీజులు చెల్లించలేని తల్లిదండ్రులు, ప్రభుత్వ పాఠశాలల వైపు చూస్తున్నారు. కానీ అక్కడ కూడా మొదటి తరగతి నుండి ఐదవ తరగతి వరకూ ఇప్పటికీ పాత బోధనా విధానాలే నడుస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంగ్లీషు మాధ్యమ విద్య లేకపోవడంతో పల్లె పిల్లలు అవకాశాల నుండి దూరమవుతున్నారు. భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో, ఉద్యోగ అవకాశాల్లో, ఇతర రంగాల్లో తలదించుకోవా ల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ దృష్ట్యా తల్లిదండ్రులు చెబుతున్నారు “తెలుగు బాషకు ప్రాధాన్యత ఇచ్చే ప్రభు త్వమే, ఇంగ్లీషు బోధనకూ అదే స్థాయిలో ప్రా ముఖ్యత ఇవ్వాలి. లేకపోతే పేదవాడి బిడ్డ ఎప్పటికీ వెనుకబ డిపోతాడు. “ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మాధ్యమం ఉన్నట్లే ప్రచారం జరుగుతున్నా, వాస్తవంగా ఒక్కోచోట ఉపాధ్యాయులే లేరు. పుస్తకాలు సరఫరా కావడం లేదు. విద్యార్థులకు బోధించగలిగే స్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యా యులే దొరకడం లేదు. ఫలితంగా మాధ్యమ మార్పు కేవలం పేరుకేపరి మితమవుతోంది. విద్యా రంగంలో అభివృద్ధి అని చెప్పుకోవాలంటే పాఠశాలల్లో భవనాలు కడితే సరిపో దు. అందులో బోధించే పద్ధతిలోనే మార్పు రావాలి. ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాల పిల్లలకే కాదు, గ్రామాల పిల్లలకు కూడా ఇది అత్యవసరమైన మార్పు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా, ఉపాధ్యా యులు తక్కువగా ఉండటం వల్ల బోధననాణ్యతపైప్రభావంపడుతోంది. ఈ క్రమంలో మధ్యాహ్న భోజన వ్యర్థత, కార్మికుల జీతభత్యాల సమస్యలు, పాఠ్యపు స్తకాల కొరత ఇవన్నీ కలిసి ప్రభుత్వపాఠశాలలపైప్రజల్లో నమ్మకాన్ని తగ్గిస్తున్నాయి. కానీ అదే పాఠ శాలలు ఇంగ్లీషు మాధ్యమ విద్యతో పునర్వ్యవస్థీకరి తమైతే, తల్లిదండ్రుల ఆశలు నెరవేరుతాయి, ప్రభుత్వ పాఠశాలలలో చేరికలు పెరుగుతాయి. ప్రజల ఆకాంక్ష ఒక్కటే “చూడాలి లోకేష్ అన్న ఈసారి అన్ని పాఠశాలల్లో నిజంగా ఇంగ్లీషు మాధ్యమ విద్య మొదలవుతుందా..? లేక మళ్లీ పేద పిల్లల భవిష్యత్తు కార్డులో ‘వెనుకబడిన’ ముద్రే ఉండిపోతుందా?”

## అతివేగంతోప్రాణానష్టం..
## తెలుసుకుంటే తప్పుతుంది ముప్పు

▪ కనులుతెరిస్తేఉయ్యాలాకన్నులూ మూస్తే మోయాలి
▪ వేగం కన్నా ప్రాణం మిన్నా అని తెలుసుకో
▪ ప్రయాణాలు జరభద్రం ▪ ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం
▪ సురక్షిత ప్రయాణాన్ని కొనసాగిద్దాం



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అతివేగం అనర్థాలను తెచ్చిపెట్టి అనాధల్లోకి తోసేస్తుందని గమనించకుండా మత్తులో గమ్మత్తు అనుకుని పరుగులు తీస్తు, నీ ప్రాణాలను సైతం పోగొట్టుకుంటూ ఎదుటివారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మానవుడు ఈ భూమిపై జన్మను పొందటానికి తల్లి గర్భంలో 9నెలలు వేచి చూడాలి. మనిషిగా పుట్టిన తర్వాత నడవడానికి 2 సంవత్సరాలు పడుతుంది. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు, ఓటు హక్కుకై18 సంవత్సరాలు, ఉద్యోగం కోసం 25-30 సంవత్సరాలు, పెళ్ళికోసం వేచి ఉంటాము. ఇలా ఎన్నో ప్రయాణం చేసేటప్పుడు వాహనాలను “ఓవర్ టేక్” చేసే సమయంలో వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము. తర్వాత తప్పిపోయి ఏమన్నా ప్రమాదం (యాక్సిడెంట్) అయితేహాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి. కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి. ముందు వెళ్ళేవారు వెళ్ళనీ... వెనకాల హాయిగా నీవు వెళ్ళిపో... దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సీటు బెల్టు ధరిస్తూ, హెల్మెట్ వాడుతూ వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి. మీ కోసం మీ కుటుంబ సభ్యులు, పిల్లలు ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి. జాగ్రత్తగా వెళ్ళండి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరి కృషి అవసరం. పోలీసుల అవగాహనతో విధించిన ట్రాఫిక్ నిబంధనలతో ముందుకు సాగుదాం ప్రమాదాలను నివారిద్దాం..

## చైతన్య సంస్థలో ఘనంగా స్నేహితుల దినోత్సవం

**– హరిహర వీరమల్లు సినిమాని వీక్షించిన చిన్నారులు**

**– హాజరైన జనసేన రాష్ట్ర కార్యదర్శి మైఫోర్స్ మహేష్**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని దేవత నగర్ నాలుగవ నెంబర్ రోడ్డులో ఉన్నటువంటి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులకు వృద్ధులకుసిబ్బందికిస్నేహితులదినోత్సవశుభాకాంక్షలు తెలుపుతూ బహుమతిగా రాష్ట్ర జనసేన కార్యదర్శి మైఫోర్స్ మహేష్ హరిహర వీరమల్లు చిత్రానికితీసుకెళ్లివారికితినుబండారాలుతీసిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారంసంస్థజనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ హరిహర వీరమల్లు మంచి చారిత్రాత్మకమైన సినిమా ఈ సినిమాను పిల్లలందరికీ చూపించవలసిన అవసరం ఉందన్నారు. చైతన్యస్వచ్ఛంద సేవా సంస్థలోని పిల్లల ఆనందాలకు అవధులు లేవన్నారు.ఈ సంతోషానికి కారణమైన మైఫోర్స్ మహేష్,వారి సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలతోపాటు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మైపోర్స్ మహేష్ మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం రోజున చైతన్య సంస్థ చిన్నారులతో గడపడం ఆనందంగా ఉందన్నారు.భవిష్యత్తులో చైతన్య చిన్నారులకు తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.



# సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారాన్ని కోరుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఛలో విజయవాడ కార్యక్రమానికి నిర్వహిస్తామని రాయచోటి లోని శ్రీ సాయి శుభ కళ్యాణమండపం లో సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, తక్షణమే హెచ్.ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం అందించే విధంగా మినిమమ్ ఆఫ్ టైం స్కేల్ అమలు చేయాలని, గతంలో జరిగిన సమ్మె ఒప్పందాలను అమలు చేసి వేతన పెంపు కల్పించాలన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యోగులకు ఈపీఎఫ్, గ్రాట్యుటీ, మెడికల్ సెలవులు, హెల్త్ కార్డులు వంటి హక్కులు కల్పించాలని, ఔట్సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతికి మార్చాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టు లను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సంఘటన పరిశీలిస్తే కేజీబీవి పాఠశాలల ప్రిన్సిపల్స్‌పై రాజకీయ ఒత్తిడిని నియంత్రించాల్సిన అవసరం ఉందని, విద్యా వ్యవస్థను రాజకీయ దుర్వినియోగానికి గురి కాకుండాపరిరక్షించాల్సినబాధ్యత ప్రభుత్వంపైఉందనిస్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జేఏసీ అధ్యక్షుడు సి మురళీమోహన్ రాజు, ప్రధాన కార్యదర్శి ఆలీ హుస్సేన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రామాంజులు,ప్రధానకార్యదర్శిశ్రీనివాసులు, ప్రదీప్, గుప్తా, ఆంజనేయులు రెడ్డి, హరి బాబు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి ఇరుగం రెడ్డి సుబ్బారెడ్డి జోరుగా ప్రచారం

### జడ్పిటిసి ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి తనయుడు శ్రీకర్ రెడ్డి



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికలకు సంబంధించి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిని గెలిపించి ఒంటిమిట్ట మండలంలో వైసీపీ ప్రభుత్వం చెప్పిన హామీ ప్రతి ఒకటి అమలు చేశారని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారంమండల పరిధిలోని నరసన్న గారి పల్లి దంతార్ పల్లి .గొల్లపల్లి. గంగ పేరూరు. కన్న పేరూరు. గ్రామాల్లో ఉపఎన్నికలకు ఇరగంరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ఎమ్మెల్యేఆకేపాటిఅమర్నాథ్ రెడ్డి సంఘీభావం తెలుపుతూ రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి జడ్పిటిసి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో. రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి. వైసిపి స్టేట్. మహిళ ప్రధాన కార్యదర్శి ఏ కుల రాజేశ్వరి. మాజీ గిడ్డంగుల శాఖ డైరెక్టర్. వేణుగోపాల్ రెడ్డి నారపురెడ్డి. వైసిపి ఒంటిమిట్టమండల అధ్యక్షుడు.ట కోలి. శివారెడ్డి. ఒంటిమిట్ట వైసిపి సీనియర్ నాయకుడు మేకపాటినందకిషోర్‌రెడ్డి.నడింపల్లిసర్పంచ్‌నరసింహారెడ్డి. కొండమాచ పల్లి సర్పంచ్ శివ నారాయణ. ఓబుల్ రెడ్డి. చెర్లోపల్లి సుబ్బారెడ్డి. ఒంటిమిట్టమాజీ ముస్లిం మైనార్టీ నాయకుడు. సయ్యద్ జాకీర.మదన. మాధవరం సర్పంచ్ చంద్ర. కొత్త మాధవరం మాజీ సర్పంచ్ కన్న. వైసిపి సీనియర్ నాయకుడు లంక రామిరెడ్డి. సాలబాదు మాజీ సర్పంచ్ గంగిరెడ్డి. వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వాస్థ్య ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని నక్కలదిన్నె వద్ద ఉన్న స్వాస్థ్య ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.మదనపల్లెతో పాటు పరిసర గ్రామాల నుండి దాదాపు 1000 మంది ప్రజలు హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ డా.వెంకటరమణ మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ శిబిరంలో బెంగళూరులోని ప్రముఖ వైదేహి హాస్పిటల్,బ్రెయిన్స్ హాస్పిటల్ నుంచి వచ్చిన నిపుణులు గుండె వైద్య విభాగము,దంత వైద్య విభాగము,ఇ.యన్.టి విభాగము,జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరి,స్త్రీ వైద్య విభాగము, ఎముకల విభాగము,చిన్నపిల్లల వైద్య విభాగము, ఫిజియోథెరపి తదితర వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు అందించారన్నారు.గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారన్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించినట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ఎం,స్వాస్థ్య ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక గొప్ప వరం



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఆదివారం ఓబులవారిపల్లె మండలం వై కోట గ్రామానికి చెందిన మేకల నాగయ్య కు 40 వేల మూడు వందల యాభై రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కా వరలక్ష్మమ్మ ఆయన స్వగృహంలో పరామర్శించి చెక్కును అందించారు.అదే విధంగా రైల్వే కోడూరు మండలంలో వివి కండ్రిగ పంచాయతీ తురకపల్లి గ్రామం నందు, శెట్టిగుంట, చియ్యవరం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను వారి వారి నివాసాలకు వెళ్లి రైల్వే కోడూరు శాసనసభ్యులు, టీడీపీ పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ అందజేశారు.ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసు కొని ప్రభుత్వం ఎల్లప్పుడు స్పంది స్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలపక్షాననిలబడి,అవసరమైన సహాయాన్ని అందించడమే ధ్యేయంగా తీసుకుంటున్నారని అన్నారు. ముక్కా వరలక్ష్మమ్మ మాట్లాడుతూ ఇది కేవలం ఓ చెక్కు కాదు, ఒక కుటుంబానికి భరోసా కల్పిస్తున్నారని ముఖ్యమంత్రిసహాయం వల్ల ఎన్నో జీవితాల్లో వెలుగు వచ్చేస్తోందని కూటమి ప్రభుత్వం ప్రజలకుఅండగానిలుస్తోందనిఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో అనంత రాజు పేటకు చెందిన టిడిపి నాయకులు ఆకేపాటి సుకుమార్ రెడ్డి,వై కోట గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులుపాల్గొన్నారు.

# ఆశా మహాసభలు జయప్రదం చేయండి

### గోడపత్రాల ఆవిష్కరణ – ఆశాలకు రాష్ట్ర అధ్యక్షులు సుభాషిణి పిలుపు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు ఏఐటియుసి కార్యాలయంలో ఆధ్వర్యంలో గోడపత్రాలను ఆవిష్కరించి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 30, 31 వ తేదీలలో కడపలో లో జరుగుతున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మూడవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి సుభాషిణి రాష్ట్ర నాయకులు యూనియన్ జిల్లా నిర్మాణ బాధ్యతలు గుంటి వేణుగోపాల్, యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. గంగాధర్,ఆశాలకు పిలుపునిచ్చారు. గత 17 సంవత్సరాలుగా ఆశా కార్యకర్తల సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు కడపలో నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, అంతవరకు కనీస వేతనం 26 వేలుఇవ్వాలనిఅనేక పోరాటాలు నిర్వహించటం జరిగిందన్నారు. యూనియన్ చేసిన పోరాటాలఫలితంగా2018లోటిడిపి ప్రభుత్వం మూడు వేల రూపాయలకు వేతనం పెంచారని, గత వైసిపి ప్రభుత్వం ఆశాల వేతనం పదివేలకు పెంచడం జరిగిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వయోపరిమితి 62 సంవత్సర ములకు పెంపు, గ్రాడ్యుటీ లక్ష యాభై వేలు, మెటర్నరీ సెలవులు ప్రకటించటం జరిగింద న్నారు. కేంద్ర ప్రభుత్వం ఆశాల వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించడం జరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన వాటికి జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తల సమస్యల గురించి సుదీర్ఘంగాచర్చించిభవిష్యత్తుఉద్యమ కార్యచరణనిర్ణయించబోవుమహాసభలను జిల్లాలోనిఆశా కార్యకర్తలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఆశావర్కర్‌యూనియన్ నాయకులుజిల్లాకన్వీనర్‌రత్న,కుమారి, రాజమ్మ, భాగ్యమ్మ, శ్రీలేఖ, సునీత, వరలక్ష్మి , వెంకటసుబ్బమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉచిత శిక్షణ ప్రారంభం




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు మండలం స్థానిక గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్నేహితులరోజు సందర్భంగా మిత్రుడు సిద్దార్థ జ్ఞాపకార్థం ఉచితంగా టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని రైల్వేకోడూరు ట్రైనింగ్ ఎస్.ఐ. శోభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన వి.పి.ఆర్ కంద్రిక సాయి ఈశ్వరమ్మ వృద్ధాశ్రమం నిర్వహకురాలు గంగరాజు పుష్పలత మాట్లాడుతూ మిత్రుడు జ్ఞాపకార్థం సంవత్సరాలుగా సేవకార్యక్రమాలు నిర్వహిస్తూ వేల మంది మహిళలకు టైలరింగ్ నందు ఉచిత శిక్షణ ఇచ్చిన పార్థసారధి అభినందనీయులన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కి తనవంతు సాయం చేస్తామన్నారు. రైల్వేకోడూరు ట్రైనీ ఎస్.ఐ. శోభ మాట్లాడుతూ డిమాండ్ ఉన్న టైలరింగ్ వర్క్ శిక్షణ వినియోగించుకుని ప్రతి మహిళ ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. మా అమ్మ టైలరింగ్ పని చేస్తూ కుటుంబానికి చేదోడుగా ఉండేదన్నారు. ఇంత మంది మహిళలను ఒకచోటికి చేర్చి శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమన్నారు.

ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో మొదటిసారిగా కడపలో స్నేహితులరోజు నిర్వహించానని 25 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ప్రభుత్వం, పెద్దలు, ప్రజలు సహకరిస్తే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. టైలరింగ్ శిక్షణతో పాటు వ్యాపార నిర్వహణ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో నిపుణులచే శిక్షణ ఉంటుందన్నారు. అవకాశమిస్తే ఇతర సంస్థల భాగస్వామ్యంతో శిక్షణా, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వృద్ధాశ్రమం నిర్వాహకురాలు గంగరాజు పుష్పాలత సహకారంతోమహిళలకు టైలరింగ్ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా అతిధులను ట్రస్ట్ చైర్మన్ శాలువా, మేమేంటోలతోసత్కరించారు. అనంతరం స్నేహితులరోజు సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, మహిళలు పాల్గొన్నారు.



# నిఖార్సయిన పసుపుసైనికుడు సుబ్రహ్మణ్యం రెడ్డి

## 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ప్రశంసలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : టిడిపి జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి నిఖార్సయిన పసుపు సైనికుడని మదనపల్లె ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) ప్రశంసించారు. ఆదివారం సుబ్రహ్మణ్యం రెడ్డి పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకులు,కార్యకర్తలు,శ్రేయోభిలాషుల సమక్షంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు నాగూర్ వలితోపాటు హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,రాటకొండ మధుబాబు,శ్రీనాథ్ రెడ్డి,అయూబ్ బాషా,సికిందర్, కాశీ శ్రీరామ్ వాల్మీకి,ప్రభాకర్,పూసా మోహన్ రెడ్డి,రాజారెడ్డి,రాజేష్ రాటకొండ,సిబిఎన్ రెడ్డి శేఖర్,దొరస్వామి నాయుడు,నిస్సార్ ,బావాజాన్, శివ,దయ్యాల శీనా పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జిల్లా దివ్యాంగుల విభాగాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ సుబ్రమణ్యం రెడ్డి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ బాబుల ప్రశంసలు అందుకుంటున్నారని కొనియాడారు. నిరంతరం తెలుగుదేశం పార్టీ శ్రేయస్సు కోసం పనిచేసే సుబ్రహ్మణ్యం రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ తనపై అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి కుటుంబ సభ్యులందరికీకృతజ్ఞతలుతెలియజేస్తున్నానన్నారు. అందరి ఆదరాభిమానాలు మున్ముందు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



# అంబేద్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన చైర్మన్

**నందలూరు మేజర్ న్యూస్**: డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ను ఆదివారం పాఠశాల చైర్మన్ ఇరువురు మురళి తనిఖీ నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ పాఠశాల నందు మధ్యాహ్నం భోజన పథకం తీరుపై తనిఖీచేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందేలానాణ్యమైనసన్నబియ్యం అందించడం జరిగిందని వాటిని పాఠశాల అమలు పై పర్యవేక్షణ చేయడంలో భాగంగా ఉదయం పాఠశాలలోఏర్పాటుచేసినభోజనాలను వంటశాలకు వెళ్లి హాస్టల్ వార్డెన్‌తో కలిసి పరిరిశీలించామనిఅన్నారు. విద్యార్థుల కు సంబంధించి వసతులపై రాజీ లేకుండా చూసుకోవడం లో ముందు ఉంటానని తెలిపారు.



# డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించండి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న



**ములకలచెరువు, మేజర్ న్యూస్** : ములకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న వాహనాదారులు నడిపే వారు తప్పుక జాగ్రత్త లు పాటించి నడిపేతే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి,నడవడానికి 2 సంవత్సరాలు, స్కూల్‌కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు,ఓటు హక్కు కై 18 సంవత్సరాలు,ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు, పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నో సందర్భాలలో వేచి ఉంటాము,కానీ...ఓవర్ టేక చేసే సమయంలో.. వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నారు,తర్వాత తప్పిపోయి ఏమన్నా ప్రమాదం జరిగితే ఆసుపత్రిలో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి ఉంటుంది. కాబట్టి కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి. ముందు వెళ్ళేవారు వెళ్ళనీ.. వెనకాల హాయిగా వెళ్ళిపో.. దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ.. హెల్మెట్ వాడుతూ.. వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. సురక్షితంగామీగమ్యాన్ని చేరుకోండి. మీకోసం,మీయొక్కకుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి.. జాగ్రత్తగా వెళ్ళండి.. అనిములకలచెరువు సీఐ లక్ష్మన్న తెలిపారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలాంటివారు



**గాలివీడు,మేజర్‌న్యూస్** : టిడిపి కార్యకర్తలు పార్టీకి పట్టుకొమ్మలాంటి వారిని డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం గాలివీడులోని చేపల కాలనీలోపర్యటించారుఈసందర్భంగా ఎగువ బొట్టు వీడుకు చెందిన విజయ్ కుమార్ నాయుడుఅనారోగ్యసమస్యతో బాధపడుతూన్న విషయాన్ని గమనించి ఆయనకు మెరుగైన చికిత్స కొరకు నాలుగు లక్షల రూపాయలు ఎల్ఓసి పత్రాన్ని అంద జేశారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ గాలివీడుమండలంలోనివివిధగ్రామ పంచాయతీలఅభివృద్ధికిసిమెంట్ రోడ్లను మంజూరుచేయడంజరిగిందనిపేర్కొన్నారు. అవసరమైనగ్రామాలలోత్రాగునీటి కోసం బోర్లను వేయించడంజరుగుతుందని పేర్కొ న్నారు. రాబోయేనాలుగుసంవత్సరాల కాలం లో అన్నిగ్రామపంచాయతీలనుఅభివృద్ధిలో కితీసుకురావడంజరుగుతుందనిపేర్కొ న్నా రు. టిడిపినాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీ అయినా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్** : ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినప్పుడే వారికి సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని బోస్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్ అన్నారు. పాఠశాలలో పని చేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యయులుఇలియాస్‌మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తిఎంతోపవిత్రమైనదని, విద్యార్థులకునాణ్యమైన విద్య అందించి వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేసి నపుడు ఉపాధ్యాయ జీవితానికి పరిపూర్ణత లభిస్తుం దని తెలిపారు. తమ ఉన్నత పాఠ శాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలు మరు వలేనివని కొనియాడారు. తమపాఠశాలవిద్యార్థుల జీవితాలకుబాటలువేసినగురువులను విద్యార్థులు ఎప్పటికీ గుర్తించు కుంటారని వెల్లడించారు. అనంతరంపాఠశాలనుండి బది లీపై వెళ్లిన ఉపాధ్యా యులను నూతనంగా బాధ్యతలు చేపట్టినఉపాధ్యాయులుఘనంగా ఆహ్వానించారు. అనంతరంబదిలీ ఉపాధ్యా యులు సుబ్బరామరాజు,మహబూబ్‌జాన్, ముస్తాక్ అహ్మద్,హాఫీజుల్లాలనుశాలువలు, పూలమాలతోజ్ఞాపికలనుఇచ్చిఘనంగా సత్కరించారు.



## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే నిర్బంధాలా...?

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు ఆగ్రహం




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు 6వ మహాసభ ఆదివారం బి.కొత్తకోటలో పెద్దఎత్తున ప్రజా ప్రదర్శన,బహిరంగ సభ జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ,రైతుల భూములను కొల్లగొట్టడమే కాకుండా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసేస్తున్నారని,కార్మికులకు కనీస హక్కులు లేకుండా,ప్రజాస్వామ్యం లేకుండా నియంతృత్వ పాలన సాగిస్తున్న దని,రైతుల ఆత్మహత్యలు లేకుండా ఉండాలన్నా,కార్మికులు న్యాయం చేయాలన్నా ఎర్రజెండా నాయకత్వాన జరిగే ప్రజా పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు.దళితులపైన మహిళలపై మైనార్టీలపైన జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలని,భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే ఉద్యమాన్ని నడపాలని,అదేవిధంగా కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడం,స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాలపై పోరాటాలకు ప్రజలందరూ రావాలని పిలుపు నిచ్చారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.కృష్ణప్ప, ఎం.సాంబశివ,పి.మురళి,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్,డిహెచ్ పియస్ జిల్లా అధ్యక్షులు హరికుమార్,కే.అంజనప్ప,ఎస్.బషీర్ ఖాన్, జి.రఘునాథ్, ఎం.అష్రఫ్ అలీ,ఎస్.తంబయ్య శెట్టి,ఎస్.సలీంభాష, బి.వేణుగోపాల్ రెడ్డి, నిజాముద్దీన్,అమరావతి,పి.నారాయణస్వామి,హెచ్.షమీముల్లా, మల్లికార్జున, చౌడప్ప,గంగులప్ప,హబీబ్,మనోహర్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంశెట్టి లక్ష్మీదేవమ్మ వర్ధంతి రోజున అన్నదాన కార్యక్రమం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు స్థానిక టోల్గేట్ వద్ద చెన్నంశెట్టి లక్ష్మీ దేవమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కుమారులు చెన్నంశెట్టి రమేష్ బాబు, చిన్న మాట్లాడుతూ మా తల్లిగారి వర్ధంతి రోజున అన్నదాన కార్యక్రమం చేయడం మాకు చాలా సంతోషంగాఉన్నదనివారుచెప్పడంజరిగినదిఅంతేకాకుండా ఈ కార్యక్రమం లోఆయనస్నేహితులుమండలనాగేంద్ర,నూకామహేశ్వర రెడ్డి, కుప్పాల శంకరయ్య,రత్తయ్య,నాగరాజాఆంజనేయులు,వాసాబాబు, సుబ్బరాయుడు, బుడిగి శివయ్య, సిద్దయ్య, కుశాల్ సాయి మొదలగువారు పాల్గొనడం జరిగినది.

## మిట్స్ యూనివర్సిటీలో ప్రశాంతంగా ముగిసిన నీట్ ప్రవేశ పరీక్ష

– పటిష్టమైన ఏర్పాట్లు చేసిన యాజమాన్యం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** నీట్ (జాతీయ అర్హత మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ (ప్రవేశ పరీక్ష) పిజి పరీక్షను మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఆదివారం విజయవంతంగా నిర్వహించనట్లు యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 200 మంది అభ్యర్థులను కేంద్రానికి కేటాయించారని,వారిలో 140 మంది అభ్యర్థులు హాజరు కాగా 60 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయని,పరీక్షకు ఎటువంటి అంతరాయాలు లేకుండా సజావుగా ప్రారంభమైందన్నారు.నీట్ ప్రవేశపరీక్షవిజయవంతంగా ముగియడం పట్ల యూనివర్సిటీ కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి హర్షం వ్యక్తం చేశారు.మున్ముందు ఎంట్రన్స్ పరీక్షలను మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.



# అన్నదాత సుఖీభవ పథకంతో రైతన్నలకు భరోసా

టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ హర్షం – నిమ్మనపల్లిలో స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి ధాన్యాభిషేకం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా శనివారం అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడత రైతుల ఖాతాల్లోకి జమ చేసింది.ఈ నేపథ్యంలో ఆదివారం నిమ్మనపల్లి బస్టాండ్ నందు ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ధాన్యాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తోందని,తద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు.సీఎం చంద్రబాబు పాలనలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మెగా డీఎస్సీ నోటిఫికేషన్,తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసి ప్రజల అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోంద న్నారు.తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే వారు చదువుకోవడానికి ఒక్కొక్కరికి రూ.13 వేల ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు.ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నారని,దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని,మరమగ్గాలు వేసే నేతన్నలకు 200 యూనిట్లు వరకు కరెంటు ఉచితంగా ఇస్తున్నామని,పవర్ లూమ్స్ మగ్గాలకు 500 యూనిట్ వరకు ఉచితంగా ఇస్తున్నారని తెలియజేశారు.ప్రస్తుతం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిమ్మనపల్లి మండలంలో విస్తృతంగా నిర్వహిస్తున్నామని,ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు.కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను గుర్తిస్తున్నారని,వారి వ్యక్తిగత సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపుతున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులురమణ,మునిరత్న,జనసేన కార్యకర్తలు,కూటమినాయకులు,పెద్దఎత్తున పాల్గొన్నారు

## టిడిపిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న యువనాయకుడు లోకేష్ కొణిదెల

పుట్టినరోజు వేళ కొనియాడిన ఆ పార్టీ నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో యువనాయకుడు లోకేష్ కొణిదెల పనితీరు అద్భుతమని ఆ పార్టీ నాయకులు ప్రశంసించారు. ఆదివారం లోకేష్ కొణిదెల పుట్టినరోజు వేడుకలు ఆర్ అండ్ బి బంగ్లా,శ్రీదేవి గార్డెన్స్ నందు పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా జరిగాయి.ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ టిడిపి ఎన్నారై విభాగాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించారని,మంత్రి నారా లోకేష్ బాబు ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అంతేకాకుండా మంత్రి నారా లోకేష్, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలకు నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.ముఖ్యంగా నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఆపదలో ఉన్న కార్యకర్తలకు ఆర్థిక సాయం అందజేసి తనవంతు సహకారం అందిస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి,కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ ముందుండే లోకేష్ కొణిదెల ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, భవిష్యత్తులో ఉన్నతపదవులుఅలంకరించాలని ఆకాంక్షిం చారు. అనంతరం లోకేష్ కొణిదెల మాట్లాడుతూ తనపై అభిమానంతో పుట్టినరోజు వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్య కర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఇదే అభిమానమున్ముందుతనపైకొనసాగా లని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్,మదనపల్లె 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),రాటకొండ మధుబాబు,పెరవలి నవీన్, రాజేష్ రాటకొండ, వంశీ శ్రీ నరసింహా,మహేష్ రాటకొండ,నిరంజన్ నాని,నాదెండ్ల అరుణ్ తేజ,శ్రీనాథ్ రెడ్డి,దేవా రమేష్,సుబ్రహ్మణ్యం రెడ్డి, అయూబ్ బాషా,పూసా మోహన్‌రెడ్డి,రాజారెడ్డి,రామ్మూర్తి,ప్రభాకర్, హెూటల్ శంకర,గగన్, దొరస్వామి నాయుడు, నిస్సార్, ప్రవీణ్ రాయల్, సికిందర్,కాశీ శ్రీరామ్ వాల్మీకి, సైదు, బావాజన్, ముద్దుకృష్ణమ నాయుడు, జస్వంత్ చౌదరి,దయ్యాల శ్రీనివాసులు,పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు సహాయ సహకారాలు అందిస్తాం





**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** సిద్ధారెడ్డి పల్లి గ్రామానికి చెందిన దిగువ పట్ల రామచంద్రయ్య శంకరమ్మల కుమారుడు హేమంత్ కుమార్ యాదవ్ శుక్రవారం వెలువడిన కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాలలో అన్నమయ్య జిల్లాలో టాప్ ర్యాంకు సాధించాడు ఈ సందర్భంగా కోడూరు గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి మధు ఆధ్వర్యంలో హేమంత్ కుమార్ కు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ పెండ్యాల విజయ్ కుమార్ మాట్లాడుతూ 2018లో నిరుద్యోగులకు మా వాసవి క్లబ్ నుండి పుస్తక వితరణ చేయడం జరిగినది దాని వలన 7 మంది నిరుద్యోగులు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు పొందినారు మాకు చాలా సంతోషంగా ఉన్నది జరగబోవు రోజుల్లో గ్రంథాలయానికి నిరుద్యోగుల కోసం వారికి సహాయ సహకారాలు కూడా అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. తరువాత పనింద్ర టీచర్ మాట్లాడుతూ గ్రూప్ మరియు గ్రూప్ 2 కూడా చదివి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు అలాగే చాలామంది నిరుద్యోగులు గ్రంథాలయాన్ని వినియోగించు కోవాలని సామాజిక కార్యకర్త శంకరయ్య తెలిపారు. కానిస్టేబుల్‌గా నియమితులైన హేమంత్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి ఎంతో కష్టపడి చదివించాడు నేను ఇంకా కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానాలకు ఎదుగుతానని నాకు సహాయ పడిన వాసవి క్లబ్ మెంబర్స్ గ్రంథాలయ అధికారి మధు నా మిత్రులు అందరి ప్రోత్సాహంతో నేను ప్రభుత్వ ఉద్యోగం సాధించినాను కావున ప్రతి ఒక్క నిరుద్యోగులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్‌పనింద్ర యాదవ్ పెండ్యాల విజయ్ కుమార్, పడిదం దిలీప్ కుమార్, పాలిటెక్నిక్ కాలేజ్ మధు, గాయకుడు చంద్రయ్య ,రిటైర్డ్ కానిస్టేబుల్ శంకరయ్య, హేమంత్ తండ్రి రామచంద్ర యాదవ్ హేమంత్ స్నేహితులు చంద్ర ,రమణ, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమము తర్వాతహేమంత్‌కుమార్‌కి గ్రంథాల యం ద్వారా ఘనంగా సన్మానించడం జరిగినది దీని ద్వారా మరి కొంతమంది విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను.

# హడావిడి చేశారు...ఆక్రమణదారుల ఆగడాలను అరికట్టలేకపోయారు



అర్జీ రశీదు

PGRS - Monday Mandal Level Annamayya

| | | | |
|---|---|---|---|
| Grievance No | ANMY2025020385B | అర్జీ నమోదు తేది | 03-02-2025 |
| అర్జీ విభాగము | Municipal Administration-->Public Health And Sanitation->Desilting Of Drain | | |
| పేరు | AMBITI RAJESH KUMAR | ఫోను | 9676648212 |
| జిల్లా | Annamayya | మండలము | B Kothakota |
| సచివాలయము | SIMHAMSTREET-(U), 11090973 | ప్రస్తుత నివాసం | 11-234, 11-234, SIMHAMSTREET-(U), 11090973, B Kothakota, Annamayya |
| పరిష్కరించు అధికారి | Municipal Commissioner, B Kothakota | | |
| గడువు | 3 Day(s) | పరిష్కరించు గడువు తేది | 06-02-2025 |
| ఎన్రోల్మెంట్ ఆపరేటర్ | Revenue Divisional Officer, Madanapalli | | |

గమనిక! మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు మీరు మీ Grievance No # ని ఉపయోగించి http://pgrs.ap.gov.in లో మీ అర్జీ పై తదుపరి పురోగతిని తెలుసుకోవచ్చు.

– పట్టణంలో మళ్లీ తెరపైకి ఆక్రమణలు – పట్టించుకోని మునిసిపల్ అధికారులు




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఆక్రమణదారుల ఆగడాలను అరికట్టలేరా అని బి.కొత్తకోట నగర పంచాయతీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పట్టణంలోని ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని హడావిడి చేసిన మునిసిపల్ అధికారులు మళ్ళీ పట్టణంలో ఆక్రమణలు జరుగుతున్నా కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ఆక్రమణలను తొలగించారని,అక్రమ కట్టడాలను గుర్తించి తొలగించినా వారు మరల యధావిధిగా కాలువలపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ రోడ్డు వైపుకు వచ్చేలా రేకులు వేసుకుంటున్న అధికారులు అటువైపు చూడకపోవడంతో అధికారుల తీరును ప్రజలు చర్చించుకుంటున్నారు.దీనిని బట్టి చూస్తుంటే ఆక్రమణలుతొలగించే పేరుతో హడావిడి చేశారే తప్ప ఒరిగిందేమీ లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మురుగునీటి కాలువలు తొలగించారు కానీ,కాలువలు నిర్మించడం మరిచారని,అందుకు బడ్జెట్ లేదనే కారణాలు చెప్పడంతప్ప,తొలగించిన ఆక్రమణలపై కాలువలు నిర్మించకపోవడంతో దోమల బెడద మరియు మురికి కాలవలో పురుగులు ఎక్కువై,దుర్వాసన వెదజల్లుతోందని ప్రజలు వాపోతున్నారు.గతంలో కలెక్టరుకు ఫిర్యాదు చేసిన రంగసముద్రం రోడ్డులోని అంబటి రాజేష్ కలెక్టరుకు ఫిర్యాదు చేసి ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మురుగునీటి కాలువలు నిర్మించకపోవడంతో పెద్దపెద్ద ఎలకలు కాలువలో సంచరిస్తూ ఇంటి పునాదులు తొవ్వేస్తున్నాయని,ఇండ్లు కూలి ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాధ్యులని అంబటి రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆక్రమణలు తొలగించిన అధికారులు మరల ఆక్రమణలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమయినట్లు ప్రజలు పేర్కొంటున్నారు.ఇదంతా చూస్తుంటే ఎవరికి లబ్ధి చేకూర్చడం కోసం ఆక్రమ కట్టడాలు పేరుతో కాలువలుకూల్చివేయడం,బస్టాండ్‌లో ఆక్రమణలను తొలగించే సమయంలో కరెంటు మీటర్లను సహా తొలగించడంలో ఉన్న శ్రద్ధ కాలువలు నిర్మించడంలో లేవని పలువురు ప్రజలు మండిపడుతున్నారు.కాలువలుదుర్వాసనవచ్చేవిధంగా వదిలేయడంతో దుకాణదారుల యాజ మానులే కాలువలు నిర్మించుకున్నారని ,దుకాణ యజమానులకు కాలువలు నిర్మించుకొనుటకు ఖర్చు తడిసి మోపిడి అయ్యిందని ప్రశ్నిస్తున్నారు.కొందరు దుకాణ దారులు మున్సిపల్ సిబ్బందితో మమేకమై కాలువల కన్నా ఇంకా ముందరికి (రోడ్లలోకి) ఆక్రమణలు జరుపు తున్నారు. ఇప్పటికైనా ఆక్రమణలు పూర్తిస్థాయి తొలగించి దుకాణదారులకు,ప్రజలకు ఇబ్బందులు లేకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరారు.



# ముదివేడులో ఘనంగా లోకేష్ కొణిదెల జన్మదిన వేడుకలు

– అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారులకు ఆర్థిక సాయం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,ముదివేడులో మదనపల్లి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,ఎన్నారై విభాగం నాయకుడు కొణిదెల లోకేష్ నాయుడు జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ముదివేడు బస్టాండ్ నందు లోకేష్ నాయుడు చేతుల మీదుగా కేక్ కట్ చేసి,తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు.పెద్దఎత్తున తెలుగుదేశం సీనియర్ నాయకులు,తెలుగు యువత,మైనారిటీ యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని లోకేష్ నాయుడుని శాలువాలు,పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా పలువురు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ఆర్థిక సాయం అందజేశారు.అలాగే ఒక బాలిక చదువుల కోసం ఆర్థిక సాయం చేసి పెద్దమనసు చాటుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలోనే కాకుండా సేవా కార్యక్రమాలలోనూ ఎల్లప్పుడు ముందుండే లోకేష్ కొణిదెల ఆ భగవంతుడి ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# ఆదిత్యలో విఎం వర్,విండ్ రివర్ 5జి నెట్‌వర్కింగుపై వెబినార్

– విద్యార్థులను ఆకట్టుకున్న నిపుణుల ప్రసంగాలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధ్వర్యంలో 5జి నెట్‌వర్కింగ్ విత్ విఎం వర్ అండ్ విండ్ రివర్ అనే అంశంపై సాంకేతికంగా సుసంపన్నమైన వెబినార్‌ను విజయవంతంగా నిర్వహించింది.ఈ సెషన్‌లో బెంగళూరులోని డిష్ నెట్‌వర్క్ టెక్నాలజీస్ నుండి ప్రముఖ క్లౌడ్ ఇంజనీర్ పి.విష్ణువర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.ఈ వెబ్‌నార్ సీఎస్‌ఈ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం ప్రొఫెసర్ మరియు అధిపతి డాక్టర్ ఎం.రోషిణి హృదయపూర్వక స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది.విద్యాసంస్థలు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులకు అనుగుణంగా ఉండవలసిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు.5జి మరియు అంతకు మించిన డిమాండ్లను నిర్వహించగల స్కేలబుల్,చురుకైన మరియు క్లౌడ్–స్థానిక నెట్‌వర్క్‌లను నిర్మించడంలో విఎం వర్ మరియు విండ్ రివర్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఎలా కీలక పాత్ర పోషిస్తున్నాయో ఆమె హైలైట్ చేసింది.ఈ కార్యక్రమంలో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు తదితరులు పాల్గొన్నారు.వివిధ విభాగాల డీన్లు మరియు అధిపతులు కూడా ఈ సెషన్‌లో పాల్గొన్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న టెలికాం మరియు క్లౌడ్ మౌలిక సదుపాయాల రంగంలో క్రాస్–డిసిప్లినరీ ఆసక్తిని ప్రదర్శించారు.సీఎస్‌ఈ, సీఎస్‌ఈ (ఎఐ) మరియు ఎఐ అండ్ డీఎస్ స్ట్రీమ్‌ల నుండి 200 మందికిపైగా ఫైనల్ - ఇయర్ విద్యార్థులు వెబినార్‌లో చురుకుగా పాల్గొన్నారు. సెషన్ కంటెంట్‌తో సమృద్ధిగా ఉంది,విద్యార్థులకు 5జి ఆర్కిటెక్చర్,నెట్‌వర్క్ స్లైసింగ్, వర్చువలైజేషన్ మరియు క్లౌడ్ ఆర్కెస్ట్రేషన్ గురించి లోతైన అవగాహనను అందిస్తుంది.విఎం వర్ టెల్కో క్లౌడ్ ప్లాట్‌ఫామ్ ఆధునిక టెలికాం సర్వీస్ ప్రొవైడర్లను వర్చువలైజ్డ్ నెట్‌వర్క్ ఫంక్షన్‌లను (వీఎన్‌ఎఫ్ లు) అమలు చేయడానికి ఎలా అనుమతిస్తుంది రియల్–టైమ్ మిషన్–సెన్సిటివ్ వాతావరణాలకు కీలకమైన అల్ట్రా–విశ్వసనీయ తక్కువ–లేటెన్సీ అప్లికేషన్లలో విండ్‌రైవర్ ఎలా కీలక పాత్ర పోషిస్తుందో విష్ణువర్ధన్ రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమాన్ని సీఎస్‌ఈ (ఎఐ) విభాగం యొక్క అధ్యాపక బృందం,నిర్వాహక కమిటీ నుండి బలమైన సాంకేతిక మద్దతుతో చాలా జాగ్రత్తగా ప్రణాళిక చేసి సమన్వయం చేసింది.వర్చువల్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిర్వహించిన ఈ వెబినార్ విద్యార్థులు మరియు అధ్యాపకులు నిపుణులతో సజావుగాసంభాషించడానికి మరియు అతని ఆచరణాత్మకఅంతర్దృష్టులనుండిప్రయోజనం పొందేందుకు వీలు కల్పించింది.ముగింపు వ్యాఖ్యలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు సకాలంలో అత్యంత సందర్భోచితమైన సాంకేతిక సెషన్‌ను నిర్వహించి నందుకు విభాగాన్ని అభినందించారు.ప్రపంచ అవకాశాల కోసం విద్యార్థులను సిద్ధంచేయడంలోఇటువంటి కార్యక్రమాల ప్రాము ఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. పరిశ్రమ నిపుణులతో నిరంతరం పాల్గొనడాన్ని ప్రోత్సహించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొనడం నేర్చుకోవాలనే ఆసక్తిని కూడా ఆయన ప్రశంసించారు.డాక్టర్ ఎస్.రామలింగ రెడ్డి,డైరెక్టర్ ఈ భావాలను ప్రతిధ్వనిస్తూ,పరిశ్రమ–ప్రామాణిక సాధనాలు మరియు సాంకేతికతలను బహిర్గతం చేయడానికి వీలు కల్పించినందుకు విభాగాన్ని ప్రశంసించారు.వేగవంతమైన సాంకేతికమార్పుకుఅనుగుణంగామారడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.తరగతి గది అభ్యాసం పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు.విద్యార్థులు మరియు అధ్యాపకుల నుండి ప్రోత్సాహకరమైన అభిప్రాయాలతో సెషన్ సానుకూలంగా ముగిసింది.

# మూగజీవాలకు సకాలంలో వైద్య సేవలు అందిస్తాం : డాక్టర్ శ్రీ నివాస్ నాయుడు

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** ప్రకృతిలోని మూగ జీవాల కు సేవచేసే భాగ్యం మనకు దక్కడం మన పూర్వజన్మ సుకృతమని మదనపల్లె పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ నాయుడు హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాల పశువైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మారుమూల ప్రాంతాల కుగ్రామాలలోని పాడి పశువులు, గొర్రెలు, మేకలు మూగజీవాలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు. మూగజీవాల సంరక్షణ పై క్షేత్రస్థాయిలో పర్యటించి వైద్యం తో పాటు సలహాలు, సూచనలు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను వైద్య సిబ్బంది సకాలంలో రైతులకు చేరువ చేయాల్సిన బాధ్యత తీసుకోవాల న్నారు. అనంతరం ఏడిఏ శ్రీనివాసులు నాయుడు ను పశువైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ సుమిత్ర, తంబళ్లపల్లె పశు వైద్యాధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి, పెద్దమండెం పశు వైద్యాధికారులు డాక్టర్లు ఉస్మాన్,చరిత రెండు మండలాల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు



- ఒక్కరోజులోనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 47 లక్షల మంది రైతులకు 3,800 కోట్లు చెల్లింపు
- గోదావరి జలాలను బనకచర్ల వరకు తీసుకురావడం ద్వారా రాష్ట్రం సుభిక్షంగా మారుతుంది
- హంద్రీ నీవ ,గాలేరు నగిరి కాలువల పెండింగ్ మరియు ఆధునికీకరణకు 3500 కోట్లు కేటాయింపు
- రాయలసీమలో నెలకొన్న కరువు కాటకాలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు
- వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కాలువలకు నీరూ విడుదల సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలు



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని రైతాంగాన్ని ఆదుకోవడానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడు అని, అందులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 47 లక్షల మంది రైతుల వారి అకౌంటులకు ఒకేరోజు 3800 కోట్లు జమ చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని, తద్వారా ఆయన రైతు బాంధవుడుగా మారాడని రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొనియాడారు. ఆయన ఆదివారం జల వనరులశాఖ అధికారులతో కలిసి మండల కేంద్రానికి సమీపంలోని వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కుడి కాలువకు నీటిని విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జల వనరులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందని తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో నేలకొన్న కరువు కాటకాలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగా ఈ ప్రాంతానికి నీటిని అందించే విధంగా గోదావరి నుంచి బనకచర్ల వరకు నీటిని తీసుకురావడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. కొత్త కాలువల నిర్మాణాలు పాత కాలవల ఆధునికీకరణ కోసం ఒక పైలట్ ప్రాజెక్టు కింద మహా యజ్ఞం గా భావించి లక్ష కోట్ల రూపాయలతో ఒక స్కీంను త్వరలోనే ముందుకు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కృష్ణ గోదావరి జలాలను మనము కేవలం 800 టీమ్స్ మాత్రమే నీటిని ఉపయోగించుకుంటున్నామని, గోదావరి నది నుంచి వేల టీఎంసీలు సముద్రం పాలు కావడం జరుగుతున్నదని ,ఈ నీటిని వివిధ ప్రాంతాలకు తరలించి నీటిని సద్వినియోగం చేసుకుంటే రాష్ట్ర సుభిక్షంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.హంద్రీనీవా,గాలేరునగిరి కాలువల పెండింగ్ పనుల కోసం వాటి ఆధునికీకరణ కోసం 3500 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.



ఈ కాలువల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రైతాంగం సుభిక్షంగామారతారనితెలిపారు.రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో గోదావరి జలాలను రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకుంటాం : వెలుగెళ్ళు ప్రాజెక్టు నుంచి కాలువలకు నీటిని విడుదల చేయడం ద్వారా ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రోజుకు 60 క్యూసెక్కుల నీటిని కాలువలకు విడుదల చేయడం జరుగుతుందని ఇలా మూడు నెలల కాలం పాటు నీటి విడుదల కొనసాగుతుందని పేర్కొన్నారు. వెలుగేళ్లు ప్రాజెక్టు రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఖరీఫ్ సీజన్ గాను ఈ నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కాలువలకు నీటి విడుదలతో కాలువకు సమీపంలోని బావులు, బోరుబావులు, చెరువులోకి నీరు చేరడంతో వివిధ రకాల పంటలు ను రైతులు సాగు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్ ఈ అదుర్స్ సమీ, ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈఈలు భాస్కర్ బాబు, సిరీస్ కుమార్, సురేష్ బాబు, రమణయ్య, ఏయి సాంబ, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకయ్య, నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి. మండల టిడిపి నాయకులు కుమార్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం

- కూటమి మోసాలను ప్రజలకు వివరిస్తున్న వైసిపి నాయకులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలో వైసీపీ శ్రేణులు విస్తృతంగా బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని బీరంగి,గుడిపల్లి పంచాయతీలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ నిర్వహించారు.ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలను,వారుచేస్తున్నమోసాలనుకరపత్రాలురూపంలో అంద జేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడంలో సీఎం చంద్రబాబు నాయుడుకు మించిన వారు లేరని,కూటమి మంత్రులు నాయకులు ఆయనకు వత్తాసు పలకడం విడ్డురంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పేది కొండంతా,చేసేది గోరంతా అని విమర్శించారు. హామీల అమలులో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి సర్పంచులు గిరిజా రఘునాథ్ రెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాంబ శివ,బి.కొత్తకోట పట్టణ వైసిపి అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ, నియోజకవర్గ విద్యార్థివిభాగంఅధ్యక్షుడుఅభిలాష్ రెడ్డి, వెంకట రమణ,రవీంద్ర రెడ్డి ఎంపీటీసీ యాళ్లప్ప,కో-ఆప్షన్‌నెంబర్‌నాసర్,మాజీసర్పంచ్ అమరనాథ్ రెడ్డి కంబాలపల్లి శంకర రెడ్డి,అది శంకర రెడ్డి,శంకర్ రెడ్డి,బాబు రెడ్డి వైస్ప్రెసిడెంట్ వెంకటప్ప, మరువపల్లిఆనంద్ రెడ్డి,నరసింహుడు గుడిపల్లి,బీరింగి ప్రజలు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో నల్ల గంగమ్మ తల్లి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** దేవరాయ నల్ల గంగమ్మ తల్లి ఆదివారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు బ్యాండ్ మేళాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు అధికారులు భక్తులకు అన్ని ఏర్పాట్లు సమకూర్చారు.

# గెలుపే లక్ష్యంగా మంతనాలు : ఒంటిమిట్టలో చమర్తి చాణక్యం

### తెలుగు తమ్ముళ్లను మర్యాదపూర్వకంగా కలుస్తూ ఎన్నికలకు దిశా నిర్దేశం



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** గెలుపే లక్ష్యంగా రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆదివారం ఒంటిమిట్ట మండలం నందు పర్యటిస్తూ పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల ఇళ్లకు వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించారు. జడ్పీటిసి ఉప ఎన్నికలలో టిడిపి అభ్యర్థిని గెలిపించేలా అన్ని వర్గాల ప్రజలతో మంతనాలు చేస్తూ చమర్తి చాణిక్యాన్ని ప్రదర్శిస్తున్నారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం నందు జడ్పీటిసి స్థానం ఖాళీ అవడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆగస్టు 12వ తేదీన పోలింగ్ జరగబోయే జడ్పీటిసి స్థానానికి ఎన్నిక జరగడంతో మన తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అభ్యర్థిని ఎవరిని బలపరిచినా మనమందరం కలసి ఏకతాటి పైకి వచ్చి ఒంటిమిట్ట మండలంలో అందరం కలిసికట్టుగా పనిచేసి, వర్గ విభేదాలు పక్కనబెట్టి కూటమి ప్రభుత్వ తరపున పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు కూటమి ప్రభుత్వానికి కానుకగా ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు మరియు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.







## వర్షం లేక ఎండుతున్న ఖరీఫ్ వేరుశనగ..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో ఖరీఫ్ సీజన్ లో వేసిన వేరుశనగ పంట వర్షం లేక నిట్ట నిలువునా ఎండిపోతోంది. ఈ ఖరీఫ్ సీజన్లో మండలంలోని బాలిరెడ్డిగారిపల్లి, కోసువారిపల్లె, ఎద్దుల వారి పల్లె, ఎర్రసానిపల్లె, కన్నె మడుగు, గోపిదిన్నె, మర్రి మాకులపల్లి, రేణు మాకులపల్లె, కోటకొండ, జుంజురపెంట, దిగువపాలెం, గుండ్లపల్లి, గంగిరెడ్డిపల్లి పంచాయతీలలో అక్కడక్కడ రైతులు వేరుశనగ పంట గంపడాశతో విత్తారు. వర్షాన్ని నమ్ముకుని ఎకరాకు రూ10వేల నుండి రూ12 వేల వరకు ఖర్చు చేసి వేరుశనగ పంట విత్తిన మొదలు వర్షమే రాకపోవడంతో వేరుసెనగ మొక్కలు ఎండకు నిలువునా ఎండిపోతున్నాయి. వేరుశనగ పంట చేతికి వచ్చే సూచనలు లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. జీవనోపాధి కోసం విధిలేని పరిస్థితుల్లో ఉపాధి హామీ పనులకు వెళ్లక తప్పడం లేదు. మరికొందరు రైతులు ఆర్థిక స్తోమత లేక ఖరీఫ్ సాగు పై ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వం వెంటనే రైతులకు పంట నష్ట పరిహారం, పశువులకు పశుగ్రాసం, పూర్తి సబ్సిడీతో ప్రత్యామ్నాయ పంట విత్తనాలు పంపిణీ తో పాటు విరివిగా ఉపాధి హామీలో పని దినాలు పెంచి పనులు కల్పించకపోతే వలస బాట పట్టడం ఖాయం.

## బస్సు, ద్విచక్రవాహనం ఢీ.. ఇద్దరు యువకులు మృతి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పెద్దపాళ్లెం బ్రిడ్జి సమీపంలో ఆది వారంరాత్రిఅర్టీసీ బస్సు ద్విచక్రవాహనం డికోని వేపూరుకోట పంచాయతీ కుటాగలవారిపల్లికి చెందిన ఇద్దరు యువకులు చంద్రప్ప కుమారుడు వెంకటేష్(25)వేమనారాయణ కుమారుడుఅరుణ్ (20) ఘటన స్థలంలోనే మృతి చందగా ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన స్థలానికి హుటా హుటిన ఎస్సై నరసింహుడు చేరుకొని గాయపడ్డ యువకుడిని ఆసుపత్రికి తరలించి మృతదేహాలను మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ క్రీడోత్సవాలు



**పీలేరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ క్రీడా పోటీలు ప్రభుత్వ జూనియర్ కళాశాల పీలేరు నందు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి డివైఈవో లోకేశ్వర్ రెడ్డి విచ్చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్యం విద్యా రంగంలో నిరంతరం పిల్లలతోటి బోధనలో నిమగ్నమై ఉంటూ ఉపాధ్యాయులకు ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల ఉపాధ్యాయుల్లో మానసిక ప్రశాంతత ఏర్పడు తుందని ఉపాధ్యాయుల పట్ల సానిహిత్యం కూడా ఏర్పడుతుందని అలాగే శారీరక దృఢత్వం ఉంటుందని పేర్కొన్నారు అన్నమయ్య జిల్లా యూ టి ఎఫ్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ , జాబీర్ మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, జిల్లా ట్రెజరర్ చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శులు అక్రంబాష, రమణమూర్తి జిల్లా క్రీడా కన్వీనర్ సుధాకర్ , మోడల్ స్కూల్స్ రాష్ట్ర కన్వీనర్ చంద్ర శేఖర్,క్రీడా కన్వీనర్ సుధాకర్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నరసరాజు , పీలేరు ప్రాంతీయ మండలాల యుటిఎఫ్ నాయకులు వెంకటరమణ ,విజయకుమార్, రాజు , జోహార్, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.